@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || శుక్రవారం 02, ఆగస్ట్ 2024 || పేజిలు: 04



## సుప్రీం తీర్పుపట్ల మాదిగల హర్షం

- ఎట్టకేలకు ఫలించిన మాదిగల చిరకాల వాంఛ..
- అంబేద్కర్ స్కాచ్ నుండి జగ్జీవన్‌రావ్ వరకు బైక్ ర్యాలీ
- గాంధీ సెంటర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న మాదిగలు..



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 01:

మందకృష్ణ మాదిగ 30ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటా ఫలితంగా భారతదేశ అత్యున్నత న్యాయ స్థానం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పై మాదిగలు అడిగే రిజర్వేషన్ న్యాయబద్ధమైనది అని సంచలన తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ మిగతా 2లో..

## అయ్యా ఈఓ సార్.. ఆలయంలో అంతా.. ఇష్టమేనా?

ఉమామహేశ్వర క్షేత్రంలో ఉద్యోగుల పనితీరు ఎవరిది వారే అన్నట్టుంది..

### ఈవో శ్రీనివాసరావు గుడిపై రాజకీయ రంగులా?



- ఆలయ ప్రాంగణంలో చైర్మన్ కాకముందే అయినట్లు పెద్ద వాల్ రైటింగ్స్..
- అభివృద్ధికి నోచుకోక కుంటుపడుతున్న ఉమామహేశ్వర దివ్యక్షేత్రం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, ఆగస్టు 1:

శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారంగా పిలువబడుతున్న ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం గత 5సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లిన క్షేత్రం నేడు అభివృద్ధికి నోచుకోలేక సంబంధిత ఉద్యోగుల క్రమశిక్షణ లోపంతోనే కుంటుపడుతుందని వచ్చిన, భక్తులు పర్యాటకులు, నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. మిగతా 2లో..






### కొత్త రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు

- విడివిడిగా రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్‌ఖాన్ల పేర్లు సిఫార్సు
- జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ
- ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం
- నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల జాగా.. ఉద్యోగాలు
- జంటజలాశయాలకు మల్లన్న సాగర్ నుంచి నీటి తరలింపు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

2




## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

- ఉద్యోగ నియామకాల్లో వర్గీకరణ అమలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ స్పష్టమైన ప్రకటన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం తీర్పును సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో శాసనసభలో సీఎం కీలక ప్రకటన చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ మిగతా 2లో..



## త్వరలో జాబ్ క్యాలెండర్



- స్కిల్ వర్సిటీ ద్వారా 2లక్షల ఉద్యోగాలు భర్తీ
- అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లు
- ఉద్దేశ్యాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

అతి త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. స్కిల్ వర్సిటీ ద్వారా రాబోయే రోజుల్లో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. శాసన సభలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' బిల్లును మంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు కల్పించినా.. మరో 20 లక్షల మంది ఉపాధి కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ప్రభుత్వ పరంగా అందరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదు. గ్రాడ్యుయేట్లలో పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు కొరవడ్డాయి. మిగతా 2లో..

## సీఎంకు ఎస్సీ ఎమ్మెల్యేల అభినందన

- స్వీట్లు తినిపించి అభిమానం చాటుకున్న నేతలు..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

ఎస్సీ వర్గీకరణను ఆమోదించి న్యాయం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ప్రకటన చేసిన దరిమిలా పలువురు ఎస్సీ ఎమ్మెల్యేలు సిఎంను అభినందించారు. ఆయన ఛాంబర్‌లో కలిసి స్వీట్లు తినిపించారు. మంత్రి దామోదర రాజనర్సింహ, కడియం శ్రీహరి తదితరులు కలసి అభినందించారు. ఎస్‌సి వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు 27 ఏళ్లుగా పోరాటం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం తాను, సంపత్ వాయిదా తీర్మానం కూడా ఇచ్చామని, వాయిదా తీర్మానాన్ని ఇచ్చిన మమ్మల్ని సభ నుంచి బహిష్కరించారని గుర్తుచేశారు. మిగతా 2లో..



# త్వరలో జాబ్ క్యాలెండర్

(మొదటి పేజీ తరువాయి..)

వారిలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామిక వేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించాం. 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నాం అని అన్నారు. విదేశాలకు వెళుతున్న విద్యార్థులు సరైన స్కిల్స్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, అది గమనించి సిఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నార న్నారన్నారు. అన్ని కోర్సులు 50 శాతం ప్రాక్టికల్ కాంపోనెంట్ కలిగి ఉంటాయి. నైపు ణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటు కు ఆలోచన చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పిస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వృద్ధిని పెంచుతుంది. రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమల స్థాప నకు ఊతమిస్తుంది. 2024-25 సంవత్సరంలో 2వేల మంది విద్యార్థులకు.. వచ్చే ఏడాది 10వేల మందికి శిక్షణ ఇస్తాం. ముచ్చర్లలో స్కిల్ వర్సిటీ కోసం శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి తెలిపారు. నిరుద్యోగులు, యువతలో స్కిల్స్ పెంపుపై పారిశ్రామికవేత్తలు, వీసీలు, విద్యార్థులతో చర్చించామని.. రాష్ట్రంలో 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' స్థాపనకు ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. నైపుణ్యాలు, ఉపాధి అంతరాల పరిష్కారం కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో 4 వేల ఎకరాల్లో నగరం రూపుదాలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడారు. రాజధానిలో మరో నూతన నగరం నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ఇలా 3 నగరాలున్నాయని.. ముచ్చర్ల నాలుగో నగరంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. అక్కడ ఆరోగ్య, క్రీడా హబ్స్‌తో పాటుగా.. మెట్రోతో అనుసంధానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ పలు రంగాలపై నూతన విధానాలు రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఏర్పాటు చేసే నగరంలో వైద్య సేవల నుంచి ఉపాధి వరకూ అన్నీ లభించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు.

మరోవైపు, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ నేతలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి అసెంబ్లీలో బుధవారం మహిళలపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఓ వైపు ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెడుతున్నా.. ఇంకోవైపు బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అటు, బుధవారం నాటి అంశంపై మాట్లాడేందుకు అవకాశం అడిగిన బీఆర్ఎస్ మహిళా నేతల విజ్ఞప్తిని స్పీకర్ తిరస్కరించారు.ద

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

ను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకుని వస్తామని అన్నారు. వర్గీకరణ కోసం గతంలో ఇదే శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చాం. అప్పుడు నాతో పాటు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు. గత ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ అంశంపై ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని చెప్పింది. అలా తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేశారు. డిసెంబర్ 3, 2023న ప్రజాప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచన మేరకు మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ ను దిల్లీకి పంపించాం. న్యాయ కోవిదులతో చర్చించి వర్గీకరణపై సుప్రీంకోర్టులో బలమైన వాదనను కాంగ్రెస్ ప్రభుత్వం వినిపించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది. సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి ఏబీసీడీ వర్గీకరణ చేసే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణను అమలు చేస్తాం. దీనికి అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేస్తాం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను అని సీఎం కోరారు. ఎస్సీ వర్గీకరణకు మాదిగ, మాల ఉప కులాలకు వర్గీకరణకు వాయిదా తీర్మానం ఇస్తే గత ప్రభుత్వం సంపత్ కుమార్‌ను సస్పెండ్ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# బండ్ల ఇంటికి మంత్రి జూపల్లి

- పార్టీలోనే కొనసాగాలని బుజ్జగింపులు


హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఆయన తిరిగి భారాసలోకి వెళ్తారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో బుజ్జగించేందుకు మంత్రి వెళ్లినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల నియోజకవర్గం నుంచి భారాస అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో ఆయన భేటీ కావడంతో పార్టీ మారతారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి మంత్రి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాంగ్రెస్‌లో చేరిన అనంతరం స్థానికంగా ఆ పార్టీ నేతలతో ఎమ్మెల్యేకు సమస్యలు ఎదురయ్యాయని తెలుస్తోంది. గద్వాల కాంగ్రెస్ నాయకులు కొందరు కృష్ణమోహన్‌రెడ్డి చేరికను బహిరంగంగానే వ్యతిరేకించారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో సమన్వయం లోపించి... కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే తాజాగా భారాసలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ముఖ్యనేత ఒకరు తెలిపారు. భారాసను వీడిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా తిరిగి సొంత గూటికి చేరతారని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.










## అయ్యా ఈఓ సార్.. ఆలయంలో

# అంతా మీ ఇష్టమేనా?



(మొదటి పేజీ తరువాయి..)

గత చైర్మన్గా కొనసాగిన కందూరి సుధాకర్ హయంలో ఆలయ అభివృద్ధి క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకువెళ్లారని, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అభివృద్ధిని చూసి గుడికి తమకు తోచినంతగా రోజువారీగా విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించేవారు. గత రెండు నెలల క్రితం చైర్మన్ పదవి కాలం ముగియడం పట్ల నూతనంగా చేర్మెన్ పదవి నేటి వరకు నియమించలేదు. ఈవో శ్రీనివాసరావు తన అత్యుత్సవ ప్రదర్శన చూపి దేవాదాయ శాఖ నుండి అధికారికంగా ఎలాంటి ప్రకటనలు వెలువడకున్న ఉమామహేశ్వర ఆలయానికి నూతనంగా చైర్మన్ గా మాధవరెడ్డి పేరు పెద్ద అక్షరాలతో కొండపై ప్రధాన రహదారుల వెంట గోడలపై రాయడం పట్ల చర్చనీయాంశంగా మారింది....? ఈ విషయంపై ఈవో శ్రీనివాసరావు ....రాజకీయ రంగులతో... ఆలయాన్ని తన ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని భక్తులు క్షేత్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈవో పనితీరు అక్కడ పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది భక్తులకు పొంతలనేని సమాధానాలు చెబుతున్నారని భక్తులు అంటున్నారు. ఇదే అదునుగా చేసుకున్న ఈఓ ఆలయానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నేటికీ 15 రోజులకు పైబడి విధులకు హాజరు కాకుండా అయినట్లుగా వచ్చిన తర్వాత రిజిస్టర్లలో సంతకాలు చేసుకోవడం ఆ ఈవోకు కొత్తేం కాదు...

### ఈవో శ్రీనివాసరావును చైర్మన్ ఎవరన్న విషయంపై వివరణ కోరగా..

నేటి పోకస్ న్యూస్ బుధవారం ఆలయ ఈవో శ్రీనివాసరావును వివరణ కోరగా.... పొంతన లేని సమాధానాలు చెబుతూ... మాట దాటా వేసే ప్రయత్నం చేశాడు. దేవాదాయ శాఖ నుండి నూతనంగా చైర్మన్ పదవి ఎవరికి ప్రకటించారన్న విషయంపై అడగగా... నన్ను అడగకండి ఎమ్మెల్యే గారిని అడగండి... ఆ లెటర్ ఎమ్మెల్యే దగ్గర ఉందని... మీరే అడిగి తెచ్చుకోండి అని... మాట దాటవేసే ప్రయత్నం చేశారు.

### నాగర్ కర్నూల్ జిల్లా దేవాదాయ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి వివరణ..

దేవాదాయ ఇన్స్పెక్టర్ వివరణ కోరగా.... అధికారికంగా నేటి వరకు ఉమామహేశ్వర ఆలయానికి నూతనంగా ఎవరికి చైర్మన్ పదవి ఇవ్వలేదని తెలపడం జరిగింది. ఆలయ పరిసరాల ప్రాంతంలో చైర్మన్ మాధవరెడ్డి పేరు ఎవరు రాశారు పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేస్తామని తెలిపారు.

### ఆలయ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత లోపించింది: క్తుల ఆవేదన

ఉమామహేశ్వర ఆలయ పరిసర ప్రాంతాల్లో బాత్రూమ్స్, టాయిలెట్స్ పరిసర ప్రాంతాలతో పాటు అక్కడక్కడ పరిశుభ్రంగా లేకపోవడంపై ఆలయ సిబ్బందిపై ఇదేం పనితీరు అంటూ భక్తులు చర్చించుకుంటున్నారు. గతంలో భిక్షాటకులు ప్రధాన గేటు సమీపంలో ఉండేవారని.... ప్రస్తుతం ఆలయాన్ని దాటి వచ్చి పాపనాశనం దగ్గర భిక్షాటకులు ఎక్కువ కావడంతో భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని భక్తులు ఆవేదనతో తెలిపారు. ఆలయంలో ఒకప్పుడు క్రమశిక్షణతో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవని... ప్రస్తుతం ఆలయ క్రమశిక్షణ పూర్తిగా లోపించిందని భక్తులు, నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఈవో శ్రీనివాసరావు పనితీరుపై దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆలయంపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని పలువురు కోరుచున్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు పట్ల మాదిగల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వరకు ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్లో బాణాసంచా కాల్చి మాదిగలు సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేశారు. గురువారంఈ సందర్భంగా ఎం వి ఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు అవిలయ్య మాదిగ మహంకాళి బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ జాతికే దేశంలో ఒక శుభ సూచికమన్నారు. దేశంలోనే అణగారినకులాలు వాటి ఉపకులాలు 70 ఏళ్లుగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిపోయాయని, అలాంటి అణగారిని బతుకుల్లో వెలుగులు నింపాలని 1994 జులై 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పరచి మాదిగలను మాదిగ ఉపకులాలను చైతన్యపరిచి ఏబిసిడి వర్గీకరణ మాదిగల ఏకైక లక్ష్యంగా గత 30 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి మాదిగ బిడ్డలు ఏబిసిడి వర్గీకరణ కోసం వారు అమూల్యమైన అర్పించడం జరిగిందన్నారు. ఆనాడు ఉద్యమ సందర్భంలో అధికారంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు ఏ బి సి డి వర్గీకరణకు అనుకూలించి రాష్ట్రపతి ద్వారా ఆమోదింపజేసి 2000 సంవత్సరం నుండి 2004 వరకు నాలుగేళ్లు రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, ఆ రిజర్వేషన్ అమలు చేయడం మూలంగా మాదిగలు మాదిగ ఉపకులాలు 25 వేల మంది ఉద్యోగం సంపాదించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న మాలలు వర్గీకరణను అడ్డుకొని రాజకీయ అండదండలతో దాదాపు 20 సంవత్సరాలు రిజర్వేషన్ సుప్రీం కోర్టులో అడ్డుకొని మాదిగలకు మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం 20 ఏళ్లుగా సుప్రీంకోర్టులో ఏబిసిడి వర్గీకరణ పై ఏడుగురి జడ్జిలతో కూడిన కమిటీని ఏర్పరిచి విచారణ చేపట్టి మాదిగల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదేనని ధర్మసనం తీర్పు వెలుపరచడం జరిగిందని వారి పేర్కొన్నారు. ఇది యావత్ మాదిగ జాతి గర్వించే విషయం అన్నారు. ఈ తీర్పుతో దేశంలోనే మాదిగలకు సామాజిక న్యాయం చేకూర్చిందని వారు గుర్తు చేశారు. ఏబిసిడి వర్గీకరణ అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా అమలు చేస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రి ని మాదిగలు అభినందిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు దిలీప్ మాదిగ జిల్లా కోఆర్డినేటర్ నకరకంటి వెంకన్న మాదిగ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలి వెంకన్న మాదిగ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్ మాదిగ నాయకులు మందయాక మల్లు మాదిగ ధర్మారం మహేందర్ మాదిగ పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి

# విధివిధానాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కొత్త రేషన్ కార్డుల జారీ విధివిధానాల రూపకల్పనకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్‌ఖాన్‌ల పేర్లను మరోమారు రెకమండ్ చేస్తూ గవర్నర్‌కు తీర్మానం పంపాలని కేబినేట్ నిర్ణయించింది. అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో శుక్రవారం జాబ్ క్యాలెండర్ ప్రకటించ బోతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల మేనిఫెస్టోలని అంశాలను తప్పక నెరవేరుస్తాం అన్నారు. క్రీడాకారులు ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్‌కు ఒక్కొక్కరికీ 600 గజాల చొప్పున హైదరాబాద్‌లో ఇంటి స్థలం, నిఖత్ జరీన్, సిరాజ్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. విధుల్లో చనిపోయిన రాజీవ్ రతన్ కుమారుడికి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం, మరో అధికారి మురళి కుమారుడికి గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇద్దరు ఎమ్మెల్సీల నియామకంపై గవర్నర్‌కు మళ్లీ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించాం. కోదండరాంరెడ్డి, అమీర్ ఖాన్ పేర్లను మరోసారి గవర్నర్‌కు పంపిస్తాం. నిజాం చక్కెర పరిశ్రమ పునరుద్ధరణకు, హైదరాబాద్‌లో మూసీ సుందరీకరణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ జంట జలాశయాలకు తరలిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2న అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినెట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినెట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగిం చింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.



# సీఎంకు ఎస్సీ ఎమ్మెల్యేల అభినందన

(మొదటి పేజీ తరువాయి..)

సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో శాసన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. గత ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని చెప్పిందని, కానీ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకుపోకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టులో ఎస్‌సి వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించిందన్నారు. ఎస్‌సి వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ప్రశంసించారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే అందరికంటే ముందే ఎస్‌సి వర్గీకరణను తెలంగాణలో అమలు చేస్తామని, ఇప్పుడిచ్చిన నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పుడిచ్చిన నోటిఫికేషన్లలో ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేయడంతో పాటు ఎస్‌సి వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాలని సభను కోరుతున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు.



# సుప్రీం తీర్పు మాదిగ అమరులకు అంకితం







- మూడు దశాబ్దాల కల నెరవేరిన సందర్భంగా ఘనంగా సంబరాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో వర్గీకరణపై తొందరలో అమలయ్యే విధంగా చూడాలి

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 01:

ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరేపల్లి పరశురామ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అజిత్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ అధ్యక్షుడు ఇటుక శ్రీ కిషన్ మాదిగ, గుండెల్లో జగదీష్ మాదిగ లు ఆనందం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం లోని న్యూ బోయిన్‌పల్లి బాపూజీ నగర్, హస్మంత్ పెట్ అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యాడ్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ నాయకుల విజయమాని అన్నారు. సుప్రీంకోర్టు వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతో దళితుల్లో ఉన్న నిరుపేద, అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ మాదిగ, బుడగ జంగాల నాయకులు శ్రీగిరి నరసింహ, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఇన్ చార్జి మంద మధికర్ మాదిగ, అధ్యక్షుడు బ్యాగారి నరసింహ, దుబ్బ మురళి, నాగరాజు, వెంకటేష్, రాజు మాదిగ పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

- జిల్లాలో 46మంది బాల కార్మికులకు విముక్తి
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

ఏడాదికి రెండుసార్లు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ అన్ని శాఖల సమన్వయంతో విజయవంతమైందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పోలీసు శాఖ తో పాటు వివిధ శాఖల సమన్వ యం తో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జిల్లాలో 46 మంది బాల కార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నిషిద్ధమని ఎవరైనా చిన్నారులను పనిలో పెట్టుకుంటే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు.

## కానిస్టేబుల్ కిషోర్ కుమార్ రెడ్డి సస్పెన్షన్

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పోలీసు శాఖలో విధులు నిర్వహించే ఓ కానిస్టేబుల్ ఆదే శాఖలోని మరో పోలీసు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందిపై దాడి చేసిన ఉదంతంలో కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి విధులనుంచి తప్పించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖిల్లా గణపురం పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహించే కిషోర్ కుమార్ రెడ్డి అనే కానిస్టేబుల్ జూలై 23 నుంచి 25 వరకు తాత్కాలిక సెలవు పై వెళ్లాడు. 24న సదరు కానిస్టేబుల్ నాగర్ కర్నూల్ జిల్లాలోని పదర మండలం వంకేశ్వరం గ్రామ శివారులో పదర పోలీసు స్టేషన్ కు సంబంధించిన పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటువైపు నుంచి కారులో ప్రయాణిస్తున్న కిషోర్ కుమార్ రెడ్డి కారును పోలీసులు ఆపి కారుకు సంబంధించిన ధ్రువపత్రాలు చూపించాలని కోరారు. తాను ఓ కానిస్టేబుల్ నని తననే ధ్రువపత్రాలు అడుగుతారా అంటూ సదరు పోలీసు సిబ్బందిపై దురుసుగా వ్యవహరించి వారిపై దాడి చేసి విధులు అడ్డుకోవడంతో పదర పోలీసు స్టేషన్లో కిషోర్ కుమార్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కిషోర్ కుమార్ రెడ్డి పై వచ్చిన ఫిర్యాదుతో ఆయనపై ప్రాథమిక విచారణ జరిపి విధులనుంచి తప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రతి ఖాతాదారుడు తమ ఖాతాకు నామిని ఉండేలా చూసుకోవాలి

- ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి
- పెద్దమందడిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

ప్రతి ఖాతాదారుడు తమ ఖాతాకు నామిని ఉండేలా చూసుకోవాలని ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జ్ఞానేష్ గౌడ్ నేతృత్వంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి మాట్లాడుతూ ఖాతాదారులు మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏపీజీవీబీ అందించే అన్ని రకాల సేవలను ఖాతాదారులకు వివరించారు. డిఆర్డిఓ ఉమాదేవి మాట్లాడుతూ బ్యాంకుల్లో తీసుకునే రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి తీసుకోవాలని కోరారు. పీఎం జేజేబై, పీఎం ఎస్బివై ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. అలాగే గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేసి ఓటిపి అడిగితే చెప్పి మోసపోవద్దని తెలిపారు.కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్డీఎం కౌశల్ కిషోర్ పాండే, డిఆర్డిఓ ఉమాదేవి, డిపిఎం భాషా నాయక్, ఏపిఎం నాగమణి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్స్ అరుణ్ క్రాంతి, దక్షేశ్వర్ రెడ్డి, ఎఫ్ఎల్సి కౌన్సిలర్





## ఒలంపియాడ్ గోల్డెన్ స్కూల్ అవార్డు అందుకున్న సెయింట్ జోసెఫ్ బితానీ నవజీవన్ విద్యాలయ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న ఫాదర్ సిజు మాథ్యూ ఓఐసి



నేటి ఫోకస్ న్యూస్, చర్లపల్లి:

ఉప్పల్ నియోజకవర్గంలోని చర్లపల్లి డివిజన్ పరిధిలో ఉన్న సెయింట్ జోసెఫ్ బితానీ నవజీవన్ విద్యాలయ ఒలంపియాడ్ గోల్డెన్ స్కూల్ అవార్డ్ రావడం చాలా ఆనందదాయకమని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆనందం వ్యక్తం చేశారు అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ సిజు మాథ్యూ ఓఐసి కి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు రావడం శుభ పరిమాణం అని ఆమె అన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 36వేల స్కూలు ఈ పోటీలో పాల్గొనడం జరిగింది ఈ పోటీలో మా స్కూల్ కి ఒలంపియాడ్ గోల్డెన్ స్కూల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, స్కూల్ సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన సదస్సు: డిసిపి
- డ్రగ్స్ గంజాయి వాడుతున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి: ఏసిపి
- డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం: సీఐ

ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 01:

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డ్రగ్స్‌ను తరిమికొట్టి సమాజాన్ని మేల్కొలుపుదామని, నార్త్ జోన్ డిసిపి రష్మీ పెరుమాళ్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆంధ్రూస్ హై స్కూల్, కాలేజీలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నార్త్ జోన్ డిసిపి రష్మీ పెరుమాళ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి రష్మీ మాట్లాడుతూ... సమాజంలో యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ వాడితే భవిష్యత్తులో దాని ప్రభావం ఎలా ఉంటుందో అని, విద్యార్థులకు వీడియోలు చూపిస్తూ అవగాహన కల్పించారు. బేగంపేట్ ఏసిపి గోపాలకృష్ణ మాట్లాడుతూ... మన చుట్టుపక్కల రోడ్లమీద డ్రగ్స్ గంజాయి వాడుతున్నారు అని తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. డ్రగ్స్ వాడుతూ వారి భవిష్యత్తులో నాశనం చేసుకుంటున్న యువతకు మనందరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లు. లక్ష్మీనారాయణ రెడ్డి, సర్దార్ నాయక్, పోలీస్ సిబ్బంది, సెయింట్ ఆంధ్రూస్ పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు రేవంత్ రెడ్డి, భట్టి క్షమాపణ చెప్పాలి

- అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలను అవమానించడమేనా ప్రజాపాలన అంటే
- రేవంత్ రెడ్డి తీరుపై ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మహిళలు నిరసన



ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 01:

అసెంబ్లీలో బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలను అసభ్యంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహిళలకు క్షమాపణ చెప్పాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరినాథ్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు లలిత డిమాండ్ చేశారు. కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం ఆదేశాల మేరకు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు ప్రధాన చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలు అని కూడా చూడకుండా అసెంబ్లీలో చేసిన వాక్యాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మహిళలు ఆగ్రహానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ రాణి, సంతోషి, సునంద, సరోజ, పద్మలత, కమల, పద్మ, సుమ, పార్క్ సీనియర్ నాయకులు బుర్రి యాదగిరి, రాజు గౌడ్, మక్కల సత్యనారాయణ, బాలరాజు, పిట్ల రాజు ముదిరాజ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో సానుకూల తీర్పుపై మాదిగల సంబరాలు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ ఆగస్టు 1:

సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ తీరుపై సానుకూలంగా వేలువడడం పట్ల ఎస్సీ మాదిగ ఐక్యవేదిక నాయకులు అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా ముందు పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ సంబరాలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా దోమల పెంట గ్రామంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పు పై మాదిగలకు అధికంగా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మాదిగ నేతలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలని మందకృష్ణ మాదిగ కృషి ఎనలేని గొప్పదని మాజీ ఉపసర్పంచ్ బూదాల ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా మాదిగ నేతలు సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మాజీ దోమలపెంట గ్రామ ఎంపీటీసీ తిమ్మన్న, లక్ష్మయ్య, మారెప్ప, దావీదు, పవన్, గురువయ్య, సునీల్, రాజా తో పాటు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జాతీయ రహదారిపై యువకుడి మృతి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, కల్హేర్-ఆగస్టు1:

జాతీయ రహదారిపై యువకుడి మృతి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడ్ని గుర్తు తెలియని వాహనండి కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బాచేపల్లి గ్రామ శివారులో ఎస్ఎన్ఏ 161 జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి 9 గంటలకు జరిగింది కల్హేర్ ఎస్సై వెంకటేశం కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి రామ్ రెడ్డి పేట్ గ్రామానికి చెందిన గూళ్ల రమేష్ 21 ఆయన స్వగ్రామం నుండి నిజామాపేట్ గ్రామానికి వ్యక్తిగత పనులపై ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు బాచేపల్లి గ్రామ శివారులోని ఎస్ఎన్ఏ-161 జాతీయ రహదారిపై వెనుక నుండి వచ్చుచుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది దీంతో గోల రమేష్ తలకు గాయాల యి పగిలి ఎడమ చేయి ఎడమకాలు గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి అన్నాగుల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కలేర్ ఎస్సై వెంకటేశం తెలిపారు.



## సాయన్న మెమోరియల్ కప్‌కు సర్వం సిద్ధం

- దివంగత ఎమ్మెల్యే సాయన్న పేరుతో మెమోరియల్ కప్
- ఈనెల 4న కరాటే, కుంపు టోర్నమెంట్
- ట్రోఫీ, మెడళ్లు, సర్టిఫికెట్లను ఆవిష్కరించిన నివేదిత సాయన్న
- ఆటగాళ్లందరికీ బెస్ట్ విషెస్ తెలిపిన నివేదిత సాయన్న



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 01:

దివంగత ఎమ్మెల్యే సాయన్న పేరుతో కరాటే, కుంపు టోర్నమెంట్‌కు సర్వం సిద్ధమవుతోంది. సుబ్బు షోటోకన్ కరాటే అకాడమీ, రెంజుకి షోటోకన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సాయన్న మెమోరియల్ కప్ పేరుతో ఈనెల 4న ఈ టోర్నీని నిర్వహించనున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్ పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో టోర్నమెంట్ కు సంబంధించిన ట్రోఫీ, మెడళ్లు, సర్టిఫికెట్లను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సీనియర్ నాయకురాలు నివేదిత సాయన్న.. కారానాలోని సాయన్న నివాసంలో ఆవిష్కరించారు. ఆటగాళ్లందరికీ నివేదిత సాయన్న బెస్ట్ విషెస్ చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజర్ డి. సురేందర్, ఆర్గనైజర్ డి. వంశీ, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, శేఖర్, శత్రుఘ్నమధు, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టులోకి వరద

శ్రీశైలం, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్ట్ 01:

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. గంట గంటకు వరద ఉధృతి మరింత పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలా, సుంకేశుల జలాశయాల నుంచి డ్యామ్‌కు ఇన్ఎ÷-లో కొనసాగుతున్నది. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్‌లో ఉండగా.. అవుట్ ఎలో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.40 అడుగులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలు.. ప్రస్తుతం జలాశయంలో 212.4385 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది.

# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందు తోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# బాలయ్య 50ఏళ్ల సినీ ప్రస్థానం

## సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతు న్నారు. ఈ సందర్భంగా ఈ క్రమం లో తెలుగు చలన చిత్ర వాణిజ్యమం డలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేసథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఇటీవలే సర్ఫిరా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం అక్షయ్ కుమార్ ఖేల్ ఖేల్ సినిమాలో నటిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 15న గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి రెండో సాంగ్ ను విడుదల చేశారు మేకర్స్. అక్షయ్‌కుమార్, వాణీకపూర్ కాంబినేషన్‌లో వచ్చే ఈ పాట ఫీల్ గుడ్ ఇంప్రెషన్‌తో సాగుతూ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ పాట సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని విజువల్స్ చెబుతున్నాయి. ముదస్సార్ అజీజ్ డైరెక్ట్ చేసిన ఖేల్ ఖేల్ మే మూవీలో తాప్సీ పన్ను, వాణీ కపూర్, ప్రగ్యాజైశ్వాల్, ఫర్దీన్ ఖాన్, అమ్మీ విర్క్, ఆదిత్యా సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని టీ సిరీస్ వకూ ఫిలిమ్స్, కేకేవం ఫిలిం ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# రాజకీయాలకు దూరంగా ఉంటున్న: అలీ

## బడ్డీ ప్రమోషన్‌లో అలీ స్పష్టీకరణ

టాలీవుడ్‌లో కమెడియన్‌గా ఎంతో మంచి గుర్తింపు సంపాదించుకున్న వారిలో నటుడు అలీ ఒకరు. తన కామెడీ ద్వారా ప్రేక్షకులను నవ్వించి మెప్పించారు. అయితే ఈ నటుడు గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్న విషయం తెలిసిందే. కొన్ని రోజులు సినిమాలకు దూరంగా ఉండి వైసీపీలో చేరి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇక రాజకీయాల్లో ఉన్నప్పుడే తన ప్రాణ స్నేహితుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీదా కూడా విమర్శలు గుప్పించాడు. అలీ వైసీపీలో చేరినందుకు ఒకసారి పవన్ కళ్యాణ్ అలీ గురించి ఘాటుగా విమర్శలు గుప్పించగా.. అలీ అంతకు మించి స్వయంకృషితో నేను పైకొచ్చాను తప్ప నీలా చిరంజీవి వేసిన బాటలో రాలేదంటూ కౌంటరిచ్చారు. దీంతో ఇద్దరి మధ్య దూరం పెరిగిపోతూ వచ్చింది. అయితే ఏపీ ఎలక్షన్స్‌లో వైసీపీ ఓడిపోయిన అనంతరం అలీ రాజకీయలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ముఖ్యంగా మళ్లీ తనకు నచ్చిన ఫీల్డ్‌లో సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన నటించిన బడ్డీ సినిమా విడుదలకు సిద్ధం అవుతుంది. అల్లు శిరిష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ఆగష్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ ఈవెంట్‌లో శిరిష్‌తో పాటు అలీ పాల్గోన్నాడు. ప్రస్తుతం పాలిటిక్స్‌లో మీ పోజిషన్ ఏంటి అని అడుగగా.. అలీ సమాధానమిస్తూ.. నేను ఇప్పుడు ఏ పోజిషన్‌లో లేను.. ప్రస్తుతం రాజకీయల నుంచి చాలా దూరంగా వచ్చాను. అటువైపు వెళ్లాలి అనుకోట్లేదు. అంటూ అలీ చెప్పుకోచ్చాడు.ఇక మూవీ గురించి మాట్లాడుతూ.. అల్లు శిరిష్ ఎప్పుడు తాను ఒక స్టార్ హీరో తమ్ముడని బిహేవ్ చేయలేదని. నాతో చాలా గౌరవంగా ఉండేవాడు. ఎప్పుడు బడ్డీ సినిమా గురించే మాట్లాడుకునేవాళ్లం. ఇది మా సెకండ్ కాంబినేషన్. ఈ మూవీ కూడా హిట్ అవుతుందని ఆశిస్తున్నాం అంటూ అలీ వెల్లడించాడు.

